RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 23 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, జూలై 10, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 23 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, July,10, 2025 | PAGES : 8 RS : 4 /- |

## ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా బీహార్‌లో..

# విపక్షాల ఆందోళన..



- పాట్నాలో రాహుల్‌గాంధీ, తేజస్వి భారీ నిరసన..
- ఈసీకి వ్యతిరేకంగా ఉమ్మడి పోరు
- ఓటర్ల జాబితా సవరణ, కొత్త కార్మిక చట్టాలపై ఉమ్మడి పోరాటం
- రాష్ట్రవ్యాప్తంగా మహాఘట్‌బంధన్ పార్టీల 'చక్కా జామ్', రాస్తారోకోలు
- భారత్ బంద్‌కు మద్దతుగా కొనసాగుతున్న నిరసనలు
- పలుచోట్ల రైల్వే ట్రాక్‌ల దిగ్బంధనం, టైర్లు కాల్చి ఆందోళనలు

**పాట్నా,జూలై,9:** కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్), కొత్త కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బీహార్‌లో విపక్షాలు భారీ ఆందోళనకు పిలుపునిచ్చాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ పాట్నాలో సంయుక్తంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఉదయం 10 గంటలకు గోలంబర్‌లోని ఆదాయపన్ను కార్యాలయం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం వరకు వీరిద్దరి నేతృత్వంలో భారీ ర్యాలీ ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై మహాఘట్‌బంధన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 'చక్కా జామ్' నిర్వహిస్తోంది.... హాజీపూర్, సోన్‌పూర్‌లలో ఆర్జేడీ కార్యకర్తలు టైర్లను కాల్చి రోడ్లను దిగ్బంధించారు. హాజీపూర్‌లోని గాంధీ సేతును ఆర్జేడీ మద్దతుదారులు అడ్డుకోగా, సోన్‌పూర్‌లో స్థానిక ఎమ్మెల్యే ముఖేశ్ రోషన్ ఆందోళనకు నాయకత్వం వహించారు. జెహానాబాద్‌లో ఆర్జేడీ విద్యార్థి విభాగం రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించి నిరసన తెలిపింది. ఈ ఆందోళన కార్యక్రమాలకు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు, వికాశ్‌శీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ), స్వతంత్ర నేత పప్పు యాదవ్‌తో కూడిన మహాఘట్‌బంధన్ మద్దతు ప్రకటించింది. అత్యంత తక్కువ సమయంలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ గందరగోళం సృష్టిస్తోందని, ఇది అధికార ఎన్డీయేకు ప్రయోజనం చేకూర్చేందుకేనని తేజస్వి యాదవ్ ఆరోపించారు. 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న భారత్ బంద్‌కు మద్దతుగా కూడా ఈ నిరసనలు కొనసాగుతున్నాయి. కీలక ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముగిసిన సీఎం రేవంత్

# ఢిల్లీ పర్యటన

**కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్..!**



- కేంద్ర మంత్రులు మాండవీయ, పీయూష్ గోయల్, జేపీ నడ్డాతో భేటీ
- జహీరాబాద్ స్మార్ట్‌సిటీ, వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై కీలక విజ్ఞప్తులు
- ఎరువుల సరఫరా, క్రీడల నిర్వహణపైనా కేంద్రానికి వినతులు

**హైదరాబాద్, జూలై, 9 ,తెలంగాణ దిశ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో ఆయన రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రఅవసరాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తనపర్యటనలో భాగంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీ య, పీయూష్ గోయల్, జేపీ నడ్డాలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలకమైన జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీఅభివృద్ధికి కేంద్రంసంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా వరంగల్‌లోవిమానాశ్రయనిర్మాణానికి అవసరమైనఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారుఈ సమావేశాల్లో వ్యవసాయరంగానికి సంబంధించిన అంశాలకూడా ప్రస్తావనకువచ్చాయి. రాష్ట్రరైతులకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలోఎరువులను సరఫరాచేయాలని కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కోరారు. వీటితో పాటు,క్రీడారంగాన్ని ప్రోత్సహించే దిశగా'ఖేలో ఇండియా'కార్యక్రమంతో పాటు '40వ జాతీయ క్రీడలు' నిర్వహించే అవకాశాన్ని తెలంగాణకు కల్పించాలని విన్నవించారు.

## సాగర్‌కు కొనసాగుతున్న

# వరద ప్రవాహం

**హైదరాబాద్, జూలై, 9 ,తెలంగాణ దిశ:** ఎగువ ప్రాంతాల్లో కురు స్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి భారీగా వరద నీరు శ్రీశైలం డ్యామ్‌కు చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. శ్రీశైలం నుంచి లక్షకు పైగా క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. దీనితో నాగార్జునసాగర్ జలాశయానికి 1,05,764 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. ఔట్ ఫ్లో 9,334 క్యూసెక్కులుగా నమోదైంది.



# గుజరాత్‌లో ఘోరం - నదిలో కుప్పకూలిన వంతెన

**ట్రక్కు, ట్యాంకర్ గల్లంతు...**

**- ఆనంద్ - వడోదర మధ్య పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు**

వడోదర: ఘటనా స్థలానికి బయలుదేరిన సహాయక బృందాలు గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆనంద్ జిల్లాలో మహీసాగర్ నదిపై నిర్మించిన వంతెన బుధవారం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో వంతెనపై ప్రయాణిస్తు న్న ఒక ట్రక్కు, ఒక ట్యాంకర్ అదుపుతప్పి నేరుగా నదిలో పడిపోయాయి. ఈ వంతెన ఆనంద్, వడోదరనగరాలను కలుపుతూ కీలక రవాణా మార్గంగాఉంది. బ్రిడ్జి కూలిపోవడంతో ఈ రెండునగరాల మధ్య వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగాఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





# రాష్ట్ర అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగం కావాలి: భట్టి

**హైదరాబాద్,జూలై,09,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రం ఆధునిక,ఆవిష్కరణ, సమ్మిళిత అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు భాగం కావాలని పిలుపునిచ్చారు. ఇవాళ హైదరాబాద్ సోమాజిగూడ లోని ఒక ప్రైవేట్ హొటల్ లోని సీఐఐ నిర్వహించిన సీఎఫ్ఓ కాంక్లేవ్ లో పాల్గొని మాట్లాడిన ఆయన తెలంగాణ రాష్ట్రం పెట్టుబడిదారులకు స్వర్గదామం అని చెప్పారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తితో పాటు ప్రోగ్రెసివ్ పాలసీలు, అనుకూల పర్యావరణ వ్యవస్థ ఇక్కడ ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఫార్మా, ఐటీ, రియల్ ఎస్టేట్, వ్యవసాయం, చేనేత రంగాలలో పారిశ్రామిక సమూహాలను ప్రోత్సహించడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డును అభఇవృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

# జలకళ సంతరించుకున్న బతుకమ్మ కుంట

**చెత్త దిబ్బ నుంచి 4 నెలల్లోనే రూపు మార్చుకున్న చెరువు**

**రూ.7 కోట్లతో బతుకమ్మ కుంట సుందరీకరణ**

**బతుకమ్మ పండగ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేనున్న అధికారులు..**



**హైదరాబాద్, జూలై, 9 ,తెలంగాణ దిశ:** ఒకప్పుడు చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి కనుమరుగైన బాగ్ అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట ఇప్పుడు జలకళతో ఉట్టిపడుతోంది. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే హైదరాబాద్ లేక్ డెవలప్‌మెంట్ అండ్ కన్జర్వేషన్ అథారిటీ (హైడ్రా) అధికారులు చెరువు రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు సుదీర్ఘకాలం చేసిన పోరాటం, న్యాయస్థానం జోక్యంతో ఈ అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 14 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 5.15 ఎకరాలకు పరిమితమైంది. దీని పరిరక్షణ కోసం వీహెచ్ పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చివరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లడంతో పనుల్లో కదలిక వచ్చింది. ఓ వ్యక్తి ఈ స్థలం తనదంటూ కోర్టును ఆశ్రయించినా, అది చెరువేనని హైకోర్టు స్పష్టం చేయడంతో అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో రూ. 7 కోట్ల వ్యయంతో హైడ్రా అధికారులు అభివృద్ధి పనులు చేపట్టారు. చెరువులో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించి పూడిక తీస్తుండగా, భూగర్భ జలాలు ఒక్కసారిగా పైకి ఉబికివచ్చి చెరువును నింపేశాయి.



# సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం

**- జెపి నడ్డా**

**న్యూఢిల్లీ,జూలై,09:** తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా చూస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాష్ట్రానికి యూరియా కోటా పెంచాలని ఢిల్లీ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై స్పందించింది. రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని.. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డా పేర్కొన్నారు. అలాగే యూరియాను సాగేతరాలకుమళ్లించకుండాచూడాలని..అన్ని జిల్లాలకు యూరియా పంపిణి జరిగేలా చూడాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో పెరిగిన యూరియా వినియోగంపై నడ్డాఆందోళన వ్యక్తం చేశారు.

# మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కలెక్టర్లదే కీలక పాత్ర : కిషన్‌రెడ్డి


**న్యూఢిల్లీ,జూలై,09:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈవర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులుఉన్నజిల్లాల కలెక్టర్లు,ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాకిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత



ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజులక్రితం వరకుతెలంగాణలో కూడామంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగాఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వండిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు.

# ప్రధాని మోడీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం..

**న్యూఢిల్లీ,జూలై,09:** ప్రధాని నరేంద్రమోడీకి నమీబియా అత్యున్నత పౌర పురస్కారం ' 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్విట్చియా మిరాబిలిస్'' ప్రధానం చేసింది. ఆ దేశ అధ్యక్షు డు నేతుంబో నంది-న్డైత్వా మోడీకి ఈ పురస్కా రాన్ని అందించారు. ఐదు దేశాల పర్యటనలో చివరి దేశమైన నమీబియాలో ప్రధాని పర్యటి స్తున్నారు. పీఎం మోడీ ఆ దేశానికి వెళ్లడం ఇదే తొలిసారి. నమీబియాను సందర్శించిన భారత ప్రధానుల్లో మూడో వ్యక్తి. ప్రధానిగా2014లో మోడీ బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆయనకు 27 దేశాలు అత్యున్నత గౌరవంతో సత్కరించాయి. నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా ఇంధనం, ఆరోగ్య సంరక్షణ సహా అనేక రంగాల్లో సహకారాన్ని బలోపేతంచేయడానికి నాలుగు ఒప్పం దాలపై సంతకాలు చేశారు.



# పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే గురుకులాల లక్ష్యం

### - మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 09, (తెలంగాణ దిశ)**పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా గురుకులాలు పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా సూచించారు. బుధవారం శామీర్ పేట మండలంలోని మహాత్మా జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యతని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. స్కూల్ లో వసతులు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకన్నారు. మెను చార్టును పరిశీలించారు. ఈ రోజు మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూంలోని వంట సామాగ్రిని పరిశీలించారు. నాణ్యమైన, ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ సామాగ్రిని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై విద్యార్థుల అభిప్రాయాలను రాధికగుప్తా అడిగి తెలుసుకున్నారు. గురుకుల ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చూడాలని, వైద్య సదుపాయాలు



అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం శామీర్ పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందే విధంగా కృషి చేయాలి

### - టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 09, (తెలంగాణ దిశ):** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదవారికి అందే విధంగా కృషి చేయాలని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నేతలు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 4వ తేదీన నగరంలోని ఎల్ బి స్టేడియంలో నిర్వహించిన గ్రామస్థాయి అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేసినందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, శ్రావణ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 8 డివిజన్ల అధ్యక్షులు 125 డివిజన్ ఎండి లాయక్, 126 డివిజన్ గణేష్, 127 డివిజన్ బి. శివకుమార్, 128 డివిజన్ పండరి రావు, 129 డివిజన్ సంతోష్, 130 డివిజన్ సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 131 డివిజన్ ఎండి జకీర్, 132 డివిజన్ బేకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - కల్తీ కల్లు సేవించి అస్వస్థతకు గురైన బాధితులకు పరామర్శ

### - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జులై 09, (తెలంగాణ దిశ)** :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీలో 12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై రాందేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ కల్తీ కల్లు ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారు ఎంతటి వారైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఎవరు అధైర్య పడకూడదని భరోసా కల్పించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలసత్వం వీడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని, పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా కల్తీ కల్లు తాగటం వల్ల పలువురు అస్వస్థతకు గురైనట్లు తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు. కాగా బాధితులంతా హైదర్ నగర్, ఎల్లమ్మబండ తదితర ప్రాంతాల్లో కల్తీ కల్లు సేవించటం వల్ల అనారోగ్యానికి గురైనట్లు గుర్తించారు. కల్తీ కల్లు వ్యవహారం అవ్వటంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దర్యాప్తు చేపడుతున్నారని చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోబ్, నాయకులు జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, కిషన్, పురెందర్ రెడ్డి, ఎల్లం నాయుడు, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మహిళ స్వయం సహాయక సంఘాలలో చేరాలి

### - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జులై 09, (తెలంగాణ దిశ)** :ప్రతి మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సూచించారు. బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ వార్డు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను ప్రభుత్వం త్వరలో జమ చేస్తున్నందున మహిళా సమాఖ్య సమావేశాలు



ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైన వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. ప్రతి నెల బ్యాంకు వారు నిర్ధారించిన సమయంలోపే రుణాలు చెల్లించాలని, లేనిపక్షంలో రుణాలకు అర్హత కోల్పోతారని సూచించారు. అనంతరం దోమల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, శేరిలింగంపల్లి వార్డు లెవెల్ సమాఖ్య అధ్యక్షురాళ్లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9 నుండి 11 వరకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### - ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా



**మేడ్చల్ కలెక్టరేట్, జూలై 09, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విస్తృత ప్రచారాన్ని కల్పించేందుకు ఈనెల తొమ్మిది నుండి 11 వరకు ఇందిర మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా రెవిన్యూ అధికార హరిప్రియతో కలిసి సాంస్కృతిక సారధి కళా



బృందాల యాత్రను రాధికాగుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందన్నారు.

ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 9 నుండి 11 వరకు మూడు రోజుల పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ సాంబశివరావు, ఏఓ రామ్ మోహన్, టిఎస్ఎస్ కళాకారుల బృందం పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

### - హెచ్ఎఎల్ కాలనీ రోడ్డు పనుల పరిశీలన

### - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జులై 09, (తెలంగాణ దిశ)** :శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హెచ్ఎఎల్ కాలనీలో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ హెచ్ఎఎల్ కాలనీలో రోడ్డు నిర్మాణంతో ఎన్నో ఏండ్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. హెచ్ఎఎల్ కాలనీ తో పాటు కెఎంఆర్ ఎస్టేట్, పారా మౌంట్ కాలనీల తో పాటు చుట్టు పక్కల కాలనీల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ప్రజల



సౌకర్యార్థం రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని అన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి వీలు కలుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్ని వేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాత్రి గౌడ్, హరికృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో కాలనీల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

### -కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నేత నెమలి అనిల్ కుమార్



**మల్లాపూర్, జూలై 09, (తెలంగాణ దిశ)** :ప్రజా ప్రభుత్వంలో కాలనీల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నేత నెమలి అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం మల్లాపూర్ స్వామి వివేకానంద నగర్ కాలనీలో నూతన రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ. 50 లక్షల వ్యయంతో మంజూరైన పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.



దశలవారీగా అన్ని కాలనీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు నెమలి రవి కుమార్, సీనియర్ నాయకులు సీతాల వీరాస్వామి, పిఆర్. శ్రీనివాస్, మల్లేష్, యాదగిరి, వేల్పుల సాయి కుమార్,ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు

**కుత్బుల్లాపూర్, జూలై 09, (తెలంగాణ దిశ)** :దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బాచుపల్లి లో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. బాచుపల్లి మండల ఆఫీస్ నుండి చౌరస్తా, పిఎస్ మీదుగా మున్సిపల్ వార్డు ఆఫీసు వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి ఎన్. ఎల్లమ్మ అంగన్వాడి యూనియన్ సెక్టార్ నాయకురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధా నాలను సమ్మె విజయవంతం చేయడం ద్వారా ప్రతిఘటించామన్నారు. మున్సిపల్ కార్మికులను, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని మరియు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు యూనియన్ నాయకులు నరసింహ, శ్రీను, లక్ష్మి, ఏఐటియుసి నాయకులు పి. శ్రీనివాస్,




యాదయ్య, ఏసిటియు నాయకులు పి. దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**కుత్బుల్లాపూర్, జూలై 09, (తెలంగాణ దిశ)** :సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 60 వేల చెక్కును టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి లబ్ధిదారులు భూపతి రెడ్డి చింత వరలక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు సీఎం సహాయనిది గొప్ప వరమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజలకు వెన్నంటే ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సదానందం, జిల్లా ఫిషర్మెన్



చైర్మన్ పోచి మహేష్, మాజీ సర్పంచ్ మిద్దీల యాదిరెడ్డి, విజయ్ గౌడ్, అరుణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత సత్యనారాయణ జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు పలకలు, బిస్కెట్ల పంపిణీ...











**కాప్రా, జూలై 09, (తెలంగాణ దిశ) :** కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ దేవస్థానం ధర్మకర్త జి. సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు స్నేహితులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాప్రా గాంధీనగర్ లో అంగన్ వాడి కేంద్రం విద్యార్థులకు పలకలు, బలపాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ– అమ్మఒడిని వీడి అక్షరాభ్యాసం కోసం అంగన్ వాడి కేంద్రంలో చేరిన చిన్నారులకు మొదటి అక్షరం నేర్చుకునేది పలక పైనే కాబట్టి చిన్నారులకు పలకలు అందించానని తెలిపారు. గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా బస్తీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తనకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి కాప్రాలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ దేవస్థానం ధర్మకర్తగా అవకాశం కల్పించారని అన్నారు. దీంతో ప్రజాసేవ చేస్తున్న తనకు దైవ సేవ చేసే అవకాశం కల్పించిన పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ కాప్రా డివిజన్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యులకు, గాంధీనగర్ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ సభ్యులకు, యువజన సంఘాల ప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.





# ఎస్సారెస్పీ చివరికి అందని సాగునీరు

## ఎండుతున్న పంటలు



**కరీంనగర్,తెలంగాణ దిశ:** రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం మరో ప్రాజెక్టు పరిధిలోని రైతులకు కష్టాలను తెచ్చిపెట్టింది. ఉత్తర తెలంగాణ వరదాయినిలా మారిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్వహణాలోపంతో చివరి ఆయకట్టు రైతులకు సాగునీటి కష్టాలు నెలకొన్నాయి. నీరందక ప్రాజెక్టు జోన్-1, జోన్-2 పరిధిలో యాసంగి పంటలు ఎండుముఖం పట్టాయి. చెరువులను నింపే బాధ్యతను ప్రభుత్వం విస్మరించిన కారణంగా ఉత్తర తెలంగాణ పరిధిలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో జనవరి నెలలోనే 80 శాతం చెరువులు అడుగంటిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోనే దాదాపు 2,000 చెరువులను నింపే దిశగా చర్యలు తీసుకోకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నిరుడు ఆగస్టు మాసంలోనే పూర్తిస్థాయిలో నిండింది. అక్టోబర్ వరకు ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుంచి నీరు వచ్చి చేరుతూనే ఉన్నది. ప్రాజెక్టు సామర్థ్యం కంటే మూడు రెట్లు నీరు రావడంతో గోదావరిలోకి వదిలారు. ప్రాజెక్టులోకి వచ్చి చేరిన నీటితోపాటు, వర్షాధారితంగా చెరువులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకోవడంతో వానకాలంలో ప్రాజెక్టు పరిధిలోని పంటలకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురుకాలేదు. యాసంగిలో సర్కార్ నిర్వహణాలోపంతో రైతులకు ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తుతున్నాయి.

యాసంగిలో జోన్-1, జోన్-2 పరిధిలో ఉన్న నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పరిధిలో 4,42,920 లక్షల ఎకరాల పంటలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రాజెక్టు అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. డిసెంబర్ 25న జోన్ 2కు కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల ప్రారంభమైంది. గత జనవరి 2న జోన్ 1కి నీటి విడుదల చేశారు. ఏప్రిల్‌లో నీటి విడుదల నిలిపివేత?: నీటి విడుదల ప్రక్రియ ఏప్రిల్ మొదటి వారం వరకే కొనసాగుతుందని అధికారులు తేల్చి చెప్తున్నా రు.

# సంకల్పమే ఆమె బలం



**విజయనగరం,తెలంగాణ దిశ:** సాదాసీదా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఆమె టీచర్ కావాలని లక్ష్యం పెట్టుకుంది. ఆ సంకల్పంతో ఎదురైన ప్రతి అవరోధాన్ని అధిగమించింది. ఆత్మ విశ్వాసాన్ని ఆయుధంగా చేసుకుంది. ఎక్కడైతే చదువుకుందో అక్కడే కొలువుదీరింది. ఇది విజయనగరం జిల్లా తెర్లాం మండల కస్తూరిబా విద్యాలయంలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న చింత దివ్య గురించిన సంగతి! చిన్నయ్యపేట గ్రామానికి చెందిన దివ్య తల్లిదండ్రులు చింత పార్వతి, వెంకటరమణ. వీరిది వ్యవసాయ కుటుంబం. వీరికి ఇద్దరు పిల్లలు. పెద్దమ్మాయి డిగ్రీవరకు చదువుకుంది. రెండో కుమార్తె దివ్య. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు స్వగ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంది. తర్వాత తెర్లాం మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూలులో ఆరో తరగతిలో చేరింది. కుటుంబంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులు ఆమెను తెర్లాం కస్తూరిబా విద్యాలయంలో చేరేలా చేశాయి. పదో తరగతి వరకు అక్కడే చదువుకుంది. కెజిబివిలో ఉపాధ్యాయుల ప్రోత్సాహం, ఉత్తమ బోధన దివ్యలో నూతన ఆశలను రేకెత్తించాయి. తన బాల్యంలోని ఎదురైన సమస్యలు, కష్టాలు దివ్యలో పట్టుదలను పెంచాయి. ఇవి అధిగమించాలంటే విద్యే శక్తివంతమైన మార్గమని విశ్వసించింది. ఎప్పటికప్పుడు తాను నేర్చుకుంటూ మిగతా విద్యార్థులకు నేర్పించాలనే ఆశయంతో ముందుకు సాగింది. తాను కూడా ఉపాధ్యాయురాలినై ఇలాంటి పిల్లలకు చదువు చెప్పాలని గట్టిగా అనుకుంది. అదే లక్ష్యంతో చదువుకుంది.

పదో తరగతిలో 8.7 గ్రేడ్ పాయింట్లు వచ్చాయి. ఇంటర్ పాలకొండలోని సత్యసాయి కాలేజీలో చేరి 943 మార్కులు సాధించింది. విజయనగరంలోని ఎంఆర్ అటానమస్ కాలేజీలో డిగ్రీ, గొట్లాంలోని గాయత్రి కాలేజీలో బిఇడి పూర్తి చేశారు. ఆ తరువాత ఎంఆర్ పిజీ కాలేజీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన దివ్య పలు ప్రైవేటు స్కూళ్లల్లో టీచర్‌గా చేరారు. అయితే తన చదువుకు బాటలు వేసిన కెజిబివిలో ఉపాధ్యాయురాలిగా చేరాలనే లక్ష్యం మాత్రం ఎప్పుడూ విడిచిపెట్టలేదు. సాధించి తీరాల్సిందేనన్న ఆమె పట్టుదలకి గతేడాదే ప్రతిఫలం వచ్చింది.

# అమరావతి అప్పులకు లైన్ క్లియర్

**విజయవాడ,తెలంగాణ దిశ:**రాజధాని నిర్మాణానికి సేకరించిన భూముల్ని విక్రయించడం ద్వారా నిధులు సమీకరిస్తామని, ప్రజలపై ఎలాంటి భారాలు మోపమని ఏపీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ వ్యాఖ్యల్ని నారాయణ ఖండించారు. మరోవైపు అమరావతి రుణాలకు లైన్ క్లియర్ అయ్యింది. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంత మేర అమ్మడం ద్వారా రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ వివరించారు. మరోవైపు అమరావతి రుణాల మంజూరులో ఎదురవుతోన్న సాంకేతిక సమస్యలను అధిగమించినట్టు సిఆర్‌డిఏ ప్రకటించింది. రాజధాని అప్పులపై ఆర్థిక సంస్థలు సంతృప్తి చెందినట్టు సీఆర్‌డిఏ కమిషనర్ కన్నబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణం కోసం ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని చెప్పారు. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియాతో మాట్లాడారుఅమరావతి రాజధాని నిర్మాణానికి హడ్కో, ప్రపంచ బ్యాంకు, ఎడిబి తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దని, నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ఉండాలని సీఎం భావిస్తున్నారని, అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని, అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి వివరించారు. రాజధాని విషయంలో పారదర్శకంగా ఉంటామని, ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు. నాబీ రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని, గత ప్రభుత్వంమాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని చెప్పారు. 217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమా ణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు.

# కమలం గూటికి విజయసాయిరెడ్డి..?



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** మాజీ ఎంపీవిజయసాయిరెడ్డి వైసీపీతో పాటు తన ఎంపీ పదవికి కూడా హఠాత్తుగా రాజీనామా చేశారు. ఇక తాను రాజకీయాలకు దూరమని హార్టికల్చర్ చేసుకుంటానని ప్రకటించారు. అన్నట్లుగానే ఆయన రాజీనామా చేసి కొన్నాళ్లు కనిపించకుండా పోయారు. ఈ మధ్యలో ఆయన కొన్ని రహస్య సమావేశాలు నిర్వహించారు. కానీ వివరాలు బయటకు రాలేదు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్‌ను కూడా కలిశారు. కంది ఐఐటీకి వచ్చిన ఆయనకు ప్రోటోకాల్ లేకపోయినా ఆయన వద్దకు వెళ్లి మరీ ఆహ్వానించడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. ఆయనకు ఎందుకు అవకాశం వచ్చిందో మెల్లగా కన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. విజయసాయిరెడ్డి రాజకీయాలకు శాశ్వతంగా దూరం కాలేదు. ఆయన కొంత విరామం తీసుకోవాలనుకున్నారు. ముఖ్యంగా వైసీపీకి రాజీనామా చేసిన వెంటనే మరో పార్టీలో చేరితే అనేక ప్రశ్నలు వస్తాయని అందుకే కొంత కాలం విశ్రాంతి తీసుకోవాలని అనుకున్నారు. భారతీయ జనతా పార్టీలో చేరేందుకు అన్నీ మాట్లాడుకున్న తర్వాతనే రాజీనామా చేశారని ప్రస్తుతం ఓ క్లారిటీ వచ్చిందని అంటున్నారు.

## అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

# కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం..!



**విజయవాడ,తెలంగాణ దిశ:** ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోం ది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబా టులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి– హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం. ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ. 1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు–రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్ను డబుల్ ట్రాక్గా అభివృద్ధి చేసేందుకు రూ. 1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు.ఏడాదికి 4మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రా మిక వర్గాలు చెబుతున్నాయి. పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికం గా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

## రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ..!

# రెండు పార్టీల్లోనూ ప్రచారం..?



**తిరుపతి,తెలంగాణ దిశ:**ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికి పైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్గా ఆరోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ,ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు. అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచుబిగిసిందిపెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్కు గురి చేస్తోందని అంటు న్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో,అటు వైసీపీలో కలకలం రేపుతోంది. రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్లో ఓమంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకో వడానికేనా? ఆమంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబా బు, లోకేశ్లు ఒప్పుకుంటారా? లోకేశ్ రెడ్బుక్ టాప్లిస్ట్లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతు న్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు..అటు వైసీపీ నేతలు కూడారోజాతీరుపై ఫైర్ అవుతున్నారుఅధికార పార్టీపై తమ అధినేతతీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావే శాలుఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిప డుతున్నారు. ఎవరు ఏమనుకుం టున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్అయినట్టు తెలుస్తోంది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోంచి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# సత్యవేడు పంచాయితీ తీరేదెన్నడూ...?




**తిరుపతి,తెలంగాణ దిశ:**చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు .ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట. ఆయన కనుసన్నల్లోనే సత్యవేడు నియోకజవర్గానికి సంబంధించిన పార్టీ వ్యవహారాలన్నీ కొనసాగుతున్నాయట.ఆయన ద్వారా నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పదవి దక్కించుకునేందుకు చాలామంది స్థానిక నేతలు ఆయన వద్దకు క్యూ కడుతున్నారని తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలోనూ గంగా ప్రసాద్ కు వ్యతిరేకవర్గం కూడా తయారైందట. మొన్నటి ఎన్నికల ముందు వరకు సత్యవేడు టిడిపి ఇన్చార్జిగా కొనసాగిన మాజీ ఎమ్మెల్యే హేమలత సైతం ఇప్పుడు మళ్లీ ఇన్చార్జి పదవిని ఆశిస్తున్నారన్న టాక్ నియోజకవర్గంలో కోడై కూస్తోందట. మొత్తం మీద సత్యవేడు నియోజకవర్గం విషయంలో ఆచితూచి వ్యవహరించాలని పార్టీ అధిష్టానం భావిస్తుండగా..లోకల్ కేడర్ మాత్రం ఈ తలనొప్పికి ఫుల్ స్టాప్ పడేదెప్పుడని ఎదురుచూస్తున్నారంట.

# రేషన్ బియ్యం అక్రమాలపై చర్యలేవీ..?




పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రూపాయికే కిలో బియ్యం పథకం పందికొక్కుల పాలవుతోంది. ఇదంతా పెద్ద మాఫియాగా మారింది. బియ్యం మొత్తం విదేశాలకు తరలుతున్నాయి. కొందరు అధికారులు, రాజకీయ నేతలు కలసి దీనిని బడా వ్యాపారంగా మార్చేశారు. రూపాయికే కిలో బియ్యం పథకంలో లోపాలు కళ్లకు కనిపిస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కావాలనే అచేతనంగా ఉండిపోయాయి. పథకం దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోవడం లేదు. 42 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయలుగా ఉన్న బియ్యాన్ని తలకుమాసిన నేతలు అధికారంలోకి వచ్చి..కిలో రూపాయి చేశారు. ఇప్పటికే జనాభాలో 80శాతం మందికి ఈ బియ్యం ఇస్తున్నట్లు చెబుతున్నారు. అయినా ఇంకా కొత్తగా రేషన్ కార్డుల డిమాండ్ పుట్టుకొస్తోంది. పాతవాటిలో అక్రమాలను అరికట్టి, బియ్యం ధరలు పెంచి పక్కాగా పథకాన్ని అమలు చేయాల్సిన ఇరు రాష్ట్రాల సిఎంలు ఇంకా ప్రజలను మభ్య పెడుతున్నారు. వేలకోట్లు దుర్వినియోగం అవుతున్న ప్రజాధనానికి ఎవరు బాధ్యులు అన్నది చెప్పడం లేదు. ప్రజలు చెమటోడ్చి కడుతున్న పన్నుల డబ్బులను ఇష్టారీతిన వృధా చేయడమేనా పాలకుల పని అని ప్రజలు నిలదీయాల్సి ఉంది. ఇకపోతే ఎపిలో పేదల బియ్యం పూర్తిగా పక్కదారి పట్టాయి. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన సబ్సిడీ బియ్యం టన్నుల కొద్దీ అక్రమంగా విదేశాలకు తరలించిన తీరు బయటపడ్డా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. ఇందుకు ప్రతిపక్ష వైసిపి కారణమని టిడిపి కూటమి ఆరోపిస్తుంటే, మీరే కారణమని వైసిపి నేతలు టిడిపి, జనసేన నేతలను విమర్శిస్తున్నారు. ఈ పరస్పర విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారు. లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నేళ్ళుగా యథేచ్ఛగా తరలిస్తూ వచ్చారు. అసలు దోషులు బయట పడకుండా పేదల బియ్యాన్ని పెద్దలు గద్దల్లా ఎగరేసుకు పోయారు. తెలంగాణలో సైతం ఇలాంటి దోపిడీ జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. ఓట్లమీద ఉన్న శ్రద్ధ అక్రమాలను అరికట్టడంలో కనిపించడం లేదు. ప్రజా పంపిణీ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం అసలు పేదలకు అందడం లేదన్నది అక్షర సత్యం.ఈ బియ్యంఆటో,లారీల స్థాయి దాటి ఓడల వరకు చేరిందని రుజువయ్యింది. బియ్యం పథకం పంపిణీ కార్యక్రమం కేంద్రాని దని, ప్రతి స్టోర్ దగ్గర మోడీ ఫోటో పెట్టాలని తెలంగాణ, ఆంధ్రలో పెద్ద యాగీ చేసిన కేంద్ర మంత్రులు, బిజెపి పెద్దలు అక్రమ బియ్యం తరలింపు విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు. ఎందుకు దీనిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. అన్ని రకాల సబ్సిడీ పథకాలను రద్దు చేసి సమీక్షించాలి. నిజమైన పేదలను గుర్తించాలి. దుబారా పథకాలకు కాలం చెల్లిందన్న విధంగా కళ్లెం వేయాలి. నగదు బదిలీ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఓట్లు ముడిపడి వున్నందున దీనిని సమీక్షించడం సాధ్యం కావడంలేదు. పేదలు రేషన్ బియ్యం ఎందుకు అమ్ముకుంటారన్న చర్చ చేయాలి. బహిరంగ మార్కెట్లో కనీసం 40లుగా ఉన్న బియ్యం ఇప్పుడు రూపాయికే దక్కితే అవి పెద్ద వ్యాపార వస్తువుగా మారింది. ఓడలకు ఎక్కించగలిగినంత బియ్యం అమ్మగలగడం ఇందుకు నిదర్శనం. ఎపిలో గత ఐదేళ్ళలో 1.31 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందని టిడిపి కూటమి ప్రభుత్వం విమర్శిస్తున్నది. కాకినాడ ఓడరేవులో సిద్ధంగా వున్న ఓడను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీ చేసి సీజ్ చేయమని ఆదేశించారు. విశాఖపట్నం ఓడరేవులో రాష్ట్ర సివిల్ సప్లరు శాఖ మంత్రి ఇలాగే ఓ ఓడను తనిఖీ చేసి అందులో వున్న బియ్యం పేదల బియ్యమేనని ప్రకటించారు. ఇక తెలంగాణలో ఎంత దోచకున్నారో కిక్కురుమనడం లేదు. ఒకవైపు తిండి లేక పేదలు అల్లాడుతుంటే ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్న బియ్యం దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాల్సిందే. అధికార పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అనర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడంవల్ల, అందులో ఎక్కువ మంది బియ్యం అమ్ముకునే వారు వుండే అవకాశం ఉంది. కానీ అత్యధిక పేదలు రేషన్ బియ్యంతోనే నెలలో కొద్ది రోజులైనా కడుపు నింపుకుంటున్నారు. ఇలా అక్రమాలను పక్కన పెట్టి సన్న బియ్యం ఇస్తామని ఒకరు, నాణ్యమైన బియ్యం ఇస్తామని మరొకరు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత...బియ్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. రేషన్ కార్డులకు ఇస్తున్న బియ్యానికి కిలో రూ. 43.50 ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతున్నది. ఇంత ఖర్చు చేసినా పేదలకు మంచి బియ్యం ఎందుకు ఇవ్వలేకపోతున్నారన్నది కూడా ప్రశ్నే. ధాన్యం సేకరణ నుండే పాలకులు,ఉన్నతాధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. రీసైక్లింగ్కు పాల్పడుతున్నారు. నివాస ప్రాంతాల్లో స్టోర్ల ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నేరుగా ఇతర రాష్ట్రాలకు తరలించి నాయకులు అప్పనంగా సంపాదించుకుంటున్నారు. గ్రామాల వారీగా కార్డులు ఉన్నవారి వివరాలు సేకరించి, అందులో పేదలు ఎంతమందన్నది గుర్తించాలి. నిజమైన పేదలకే బియ్యం అందాలి. బియ్యం ధరలను కూడా సవరించాలి. అప్పుడే ఈ పథకంలో అక్రమాలను నిరోధించగలం.ప్రజా పంపిణీలో అక్రమాలను అరికట్టాలి. దోషులు ఎంతటి వారైనాసరే కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అసలు సిసలు పేదలకు అందించాలి.సార్వత్రిక ప్రజా పంపిణీ అమలు కొరకు ఉద్యమించాలి. అయితే పేదలు ఎవరన్నది కూడా నిర్వచించాలి. ఇన్నేళ్లుగా వారు పేదలుగానే ఎందుకు మగ్గుతున్నారో అధ్యయనం చేయాలి. ఇన్నేళ్లుగా పథకాలు వారికి అందుతున్నా ఎందుకు

# చిక్కడు...దొరకడు..!

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:**పవర్ ఈజ్ ఆల్ వేస్ పవర్ ఫుల్. అందుకే అధికార పార్టీలో ఉండేందుకు..ఆ పార్టీ కండువా కప్పుకునేందుకు తెగ ఆసక్తి చూపిస్తుంటారు నేతలు. ఒకసారి పార్టీ అధికారం కోల్పోయిందంటే చాలు..లీడర్లు సైలెంట్ అయిపోతుంటారు.అలాం టి నేతల్లో విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఒకరు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆయనకంటూ అంతో ఇంతో పేరుంది. పాలిటిక్స్కు వచ్చేసరికి ఓ సారి ఎంపీ అయ్యారే తప్ప..ఎంవీవీ అంటే ఎవరూ ఠక్కున చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే ఆయన విశాఖ ఎంపీగా పనిచేసిన కాలంలో కూడా పెద్దగా ప్రజల్లో తిరిగింది లేదు. జగన్ వస్తే వేదిక మీదకు మొక్కుబడిగా వచ్చి వెళ్లడం తప్పితే ఎంపీగా ఆయన పాత్ర చాలా పరిమితం. ఇందుకు బలమైన కారణమే ఉంది. రాజకీయాల్లో ఉంటూ వ్యాపారాలు చక్కబెట్టుకోవాలనున్నారు తప్పితే..రాజకీయం కోసం ఆయన ఏనాడూ వ్యాపారం చేయలేదని వైసీపీ నేతలే చెబుతుంటారు.అతి పెద్ద నగరంగా ఉన్న విశాఖ వంటి సిటీకి ఎంపీ అంటే రాష్ట్ర రాజకీయాలకు చాలా కీలకం. విశాఖలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగం సంస్థల కార్యకలాపాల అంశంలోనూ, విభజన హామీలతో పాటుగా అనేక విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పలు సంప్రదింపులు, కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది. కానీ ఎంవీవీ స్టైలే వేరు. ఆయన ఇలాంటి అంశాలపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు.ఏపీలో వైసీపీ ఓడిపోయిన తర్వాత ఆ పార్టీ నేతలంతా డీలా పడిపోయారు. అక్కడో ఇక్కడో ఒకరిద్దరు నేతలు కాస్త మీడియా ముందు కనిపిస్తున్నారే తప్ప..దాదాపుగా అందరు నేతలూ సైలెంట్గా ఉన్నారు. అవంతి శ్రీనివాస్, ఆడారి ఆనంద్తో పాటుగా పలువురు నేతలు పార్టీకి గుడ్ బై చెప్పి వెళ్లిపోయారు. మరి కొంతమంది నేతలు కాస్తో, కూస్తో యాక్టీవ్గా ఉన్నారు. కానీ విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ వ్యవహారం హాట్ టాపిక్గా మారింది. ప్రస్తుతం ఆయన పార్టీలో యాక్టీవ్గా లేరు. పోనీ అలాగని అవంతి శ్రీనివాస్, ఆడారి ఆనంద్లా బయటకు వెళ్లిపోయారా అంటే అదీ లేదు. దీంతో అసలు ఎంవీవీ పార్టీలో ఉన్నారా..లేరా.. అనే కన్ఫ్యూజన్ క్యాడర్, లీడర్లలో కొనసాగుతోంది. పార్టీ ఓటమి తర్వాత ఎక్కడా కనిపించడమే లేదు. విశాఖ జిల్లా పార్టీ పరిస్థితులపై అధినేత జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశాలకు కూడా ఎంవీవీ వెళ్లలేదు. అలాగే ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్గా విజయసాయిరెడ్డి నియమితులైన తర్వాత పార్టీ కార్యాలయంలో విశాఖ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మీటింగ్కు కూడా ఎంవీవీ ఎగనామం పెట్టేశారు. అంతేకాదు రైతు సమస్యలపై అన్నదాతకు అండగా వైసీపీ, విద్యుత్ ఛార్జీలపైనా ఇటీవల వైసీపీ నిరసనలు చేపట్టింది. పార్టీ నేతలంతా పాల్గొనాలని హైకమాండ్ ఆదేశాలు జారీ చేసింది.

కానీ ఎంవీవీ సత్యనారాయణ ఎక్కడా పత్తా లేరు. దీంతో ఈ మాజీ ఎంపీ వ్యవహారంపై వైసీపీలో అందరికీ క్లారిటీ వచ్చేసింది. పార్టీకి దూరంగా ఉంటున్నాడంటే.. ఆయన కండువా మార్చేందుకు రెడీ అయ్యారన్న భావనకు వచ్చేశారట.ఎంవీవీ సత్యనారాయణ వైసీపీ కార్యకలాపాల్లో అస్సలు పాల్గొనడం లేదు. పార్టీని విడిచి పెట్టరు..అలాగని పార్టీ కోసం పనిచేయరు. పోనీ రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించారా అంటే అదీ లేదు. దీంతో వైసీపీ పెద్దలకు, క్యాడర్కు ఆయన వ్యవహారం ఏ మాత్రం అర్థం కావడం లేదట. 2019 ఎన్నికలకు ముందు పార్టీలో చేరి అనూహ్యంగా ఎంపీ అయిన ఎంవీవీని పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, ఓడిపోగానే మొహం చాటేస్తున్న నేత ఉంటే ఏంటీ, లేకపోతే ఏంటీ అన్న రీతిలో పెద్దలు ఉన్నారట.

# దశలవారీగా దస్తావేజు రుసుం జమ!

**అనంత,తెలంగాణ దిశ:**గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలకు అందాల్సిన నిధుల్లో భారీగా కోత పెట్టారుప్రస్తుతం గ్రామ పంచాయతీల ఖాతాలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలనిధులపై ప్రత్యేకదృష్టికేంద్రీకరించారు. పంచాయతీలకు విడుదల కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. రెండేళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న స్టాంప్ డ్యూటీ సర్‌ఛార్జీలను దశల వారీగా విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో స్థానిక సంస్థల ఖజానాలకు కొంతలో కొంతైనా ఊరట లభిస్తుంది. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, మండల, జడ్పీలకు జమ కావాల్సిన నిధులన్నీ గత ప్రభుత్వమే వాడేసింది. ఆర్థిక సంఘం నిధులు కూడా వాడేసిన ప్రభుత్వం చివరికి సాధారణ నిధుల్లో కోత విధించింది. ప్రజాప్రతినిధులు అనేక మార్లు నిరసనలు చేసినా గత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. స్థానిక సంస్థల అభివృద్ధిని గత ప్రభుత్వం గాలికొదలడంతో సర్పంచులు అప్పులపాలయ్యారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,044 గ్రామ పంచాయతీలు, 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. స్టాంపు డ్యూటీ సర్‌ఛార్జి ద్వారా ఆయా పంచాయతీలు, మున్సిపాలిటీలకు రూ. 150 కోట్ల వరకు జమ కావాలి. ఈ నిధులు ప్రతి నెలా ఖజానా ద్వారా పంచాయతీ ఖాతాలకు జమ అవుతాయి. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పంచాయతీల వారీగా ప్రొసీడింగ్స్ ఖజానాకు పంపిస్తారు. ఖజానా శాఖ అధికారులు పంచాయతీలు, జడ్పీ, మండల పరిషత్, మున్సిపాలిటీ ఖాతాలకు నిష్పత్తి ప్రకారం జమ చేస్తారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి 1.5 శాతం సర్‌ఛార్జి మూడు భాగాలుగా విభజిస్తారు. ఐదులో మూడో వంతు పంచాయతీలకు, ఒక్కో వంతు చొప్పున జడ్పీ, మండల ప్రజాపరిషత్తులకు విభజించి ఖాతాలకు పంపిస్తారు. ఈ నిధులతో స్థానిక సంస్థలు అనేక అభివృద్ధి పనులు చేయడానికి వెసులుబాటు ఉంటుంది. ఒక మున్సిపాల్టీ లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఉండే ఇల్లు, స్థలం, వ్యవసాయ పొలం, అపార్ట్‌మెంట్ క్రయ విక్రయాలు జరిగితే స్టాంపు డ్యూటీ సర్‌ఛార్జి స్థానిక సంస్థల ఖాతాలకు జమ చేయాలి. ఉదాహరణకు ఒక స్థిరాస్థి రూ. కోటికి విక్రయాలు జరిగితే అందులో 1.5 శాతం అంటే రూ. 1.5 లక్షలు ఆ ఆస్తి పరిధిలో ఉన్న పంచాయతీ లేదా మున్సిపాలిటీ ఖాతాకు జమ చేయాలి. పంచాయతీ, మండల,జిల్లా ప్రజాపరిషత్తుల ఖాతాకు జమ చేయాల్సిందే. విక్రయించిన




చిన ఆస్తి తాలూకూ పేర్ల మార్పులు స్థానిక సంస్థలు చేయాలి. చట్టం ప్రకారం ప్రతి రిజిస్ట్రేషన్‌కు కచ్చితంగా నిర్ణయించిన శాతం సర్‌ఛార్జి స్థానిక సంస్థలకు జమ కావాల్సిందే. గత రెండేళ్ల నుంచి మున్సిపాల్టీలు, గ్రామ పంచాయతీలు, మండల, జడ్పీలకు స్టాంపు డ్యూటీ నిధులు జమ కాలేదు. స్థానిక సంస్థలకు బకాయిగా ఉన్న స్టాంప్ డ్యూటీ సర్‌ఛార్జిని దశల వారీగా జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకేసారి పెండింగ్‌లో ఉన్న నిధులన్నీ జమ చేయడానికి సాధ్యం కాదు. రెండు మూడు నెలల్లో జమ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. రెండేళ్ల నుంచి జమ కాని నిధులను ఖజానా ద్వారా పంచాయతీలు, మున్సిపాల్టీలకు జమ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

**గట్టు,తెలంగాణ దిశ:** వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని ఎరువుల దుకాణాల యజమానులకు వ్యవసాయ సహాయ సంచాలకురాలు (ఏడీఏ) సంగీతలక్ష్మి సూచించారు. మండల పరిధిలోని మాచర్లలో ఉన్న మన గ్రోమోర్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. కేంద్రంలోని పురుగు మందులు, రికార్డులు, విత్త నాల నిల్వలను ఆమె పరిశీలించారు. కాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచు కోవద్దని హెచ్చరించారు.
ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలి విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు లానికి సంబంధించి సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి రాధ ఒక ప్రకటనలో తెలిపారు. 133 సంచుల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 60 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వను న్నామని పేర్కొన్నారు. 30 కిలోల సంచి ధర రూ.2,790 కాగా, సబ్సిడీపై రైతులు రూ.1,674 చెల్లించాల్సి ఉంటుందని తెలి పారు. విత్తనాలు కావాల్సిన రైతులు భూమికి సంబంధించిన పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు కాపీలతో వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## పర్యావరణ విధ్వంసం..

# పట్టించుకోని అధికారగణం

నాగలాపురం**,తెలంగాణ దిశ:** ఈ కాలువ నీటికి తోడు ఊట కాలువల వెంబడి రైతులు పంటలు సాగు చేస్తారు. సిరులు పండిస్తారు. గత వైకాపా ప్రభుత్వ పెద్దల కన్ను నదిలోని ఇసుకపై పడింది. ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకొని రూ.వందల కోట్లు సంపాదించారు. సత్యవేడు నియోజ కవర్గంలో వైకాపా నేతలు గ్రావెల్, మట్టితో పాటు ఇసుక దందా కొనసాగించారు. తెదేపా ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందించగా.. వైకాపా పాలనలో టన్ను రూ.475 నుంచి రూ.650 మేర ధర నిర్ణయిం చి విచ్చలవిడిగా అమ్మకాలు సాగించారు. లారీ ఇసుకను అక్రమంగా తమిళనాడుకు తరలించి రూ.లక్ష మేరకు విక్రయించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీకాంత్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కనుసన్నల్లో దందా సాగించారు. ఈ దందాపై కోర్టు కేసులు పెరగటంతో 2022 అరణియార్‌లో ఏవిధమైన యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టకుండా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించాలని జాతీయ హరిత ట్రైబ్యునల్ సూ చించింది. ఇసుక అక్రమ రవాణా ఆగకపోవడంతో అధికారుల వైఫల్య ంపై కారణికి చెందిన దాసు మణికంఠయ్య కేసు వేయడంతో ఇసుక తవ్వకాలు చేసిన వ్యక్తులకు ఎన్జీటీ రూ.2,10,41,210 జరి మానా విధించింది. గతఏడాది కారణికి చెందిన న్యాయవాది హేమకు మార్ వేసిన కేసుతో నదిలోని 11కి.మీ.ల దూరంలో ఇసుక తవ్వకాలను ఎన్జీటీ నిషేధించింది. ఇసుక తవ్వకాలు చేసిన నిర్వాహకులకు రూ.18 కోట్ల జరిమానా



విధించింది. దీంతో నదిలోని 18 ఇసుక రేవులను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేసినట్లు అప్పటి గనులశాఖ రాష్ట్ర సంచాలకులు వీజీ వెంకటరెడ్డి ప్రకటించినా చర్యలకు వెనకడుగు వేశారు.
2022 మే 2వ తేదీతో జేపీ సంస్థకు ఇసుక తవ్వకాల లీజు గడువు ముగిసినా తవ్వకాలు మాత్రం ఈ ఏడాది ఏప్రిల్ వరకు మరో పేరుతో కొనసాగించారు. పగలు రాత్రి తేడా లేకుండా సాగిన తవ్వకాలకు అరణియార్ పరివాహక కాలువ ఛిద్రమైంది. నదిలో మేట వేసిన ఇసుకను మాత్రమే తవ్వాల్సి ఉండగా.. వైకాపా నేతలు మాత్రం 20 అడుగులకు పైగా తవ్వారు.

# ప్రజల పథకంపై నిర్దయ



**సూళ్లూరుపేట,తెలంగాణ దిశ:**పురపాలక సంఘాల్లోని ప్రజలందరికీ స్వచ్ఛమైన రక్షిత నీటిని అందించాలన్న బృహత్తర లక్ష్యం.. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నిధులతో చేపట్టిన పనులు అటకెక్కాయి. గత ప్రభుత్వం తాగునీటి పనుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించింది. బిల్లు చెల్లింపులు అడ్డుకోవడంతో గుత్తేదారు పనులు ఆపేసి మధ్యలోనే వెళ్లిపోయారు. ప్రస్తుతం గుక్కెడు నీటికి పట్నంవాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాల పనులను రెండు రోజులుగా క్షేత్రస్థాయిలో ఏఐఐబీ బృంద సభ్యులు పరిశీలిస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాకతో పనుల పూర్తిపై ఆశలు చిగురించాయి. నెల్లూరు ప్రజారోగ్యశాఖ సర్కిల్ పరిధిలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, పుత్తూరు, అద్దంకి, కనిగిరి, చీమకుర్తి, గిద్దలూరు పురపాలక సంఘాలతోపాటు చిత్తూరు నగరపాలక సంస్థలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి ఎద్దడి పరిష్కారానికి 2018లో ఏఐబీ రూ.559 కోట్లు నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. అప్పటి తెదేపా ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ వాటర్ సప్లయ్ అండ్ సీపేజ్ మేనేజ్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు ఫేస్-1 కింద రూ.559 కోట్లను కేటాయించారు. 2018 సెప్టెంబరులో సాంకేతిక అనుమతులు వచ్చాయి. టెండర్లను ఎన్‌సీసీ దక్కించుకుంది. 2019 ఫిబ్రవరిలో ఒప్పందం కుదరగా రెండేళ్లలో పనులు పూర్తిచేయాల్సి ఉంది. తదనంతరం వైకాపా ప్రభుత్వం రావడంతో పనుల్లో జాప్యం ఏర్పడింది. తదనంతరం గతేడాది ఫిబ్రవరి వరకు గడువు పొడిగించారు. కొవిడ్ తర్వాత గుత్తేదారు అన్నిచోట్లా చురుగ్గా పనులు ప్రారంభించారు. ట్యాంకుల నిర్మాణం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల నుంచి గొట్టాల వేయడం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు వీధుల్లోనూ వీలుగా పైపులైన్లు సైతం చేపట్టారు. అయితే బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గుత్తేదారులు పనులు చేయడం ఆపేసి, సామగ్రిని సైతం తీసుకెళ్లిపోయారు. సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలక సంఘాల్లో శాశ్వత తాగునీటి ఎద్దడి నిర్మూలనకుగాను 2018లో ఏఐబీ రూ.237.63 కోట్లు మంజూరు చేసింది. సూళ్లూరుపేటకు రూ.112.19 కోట్లు, నాయుడుపేటకు రూ.125.44 కోట్లు కేటాయించారు. ఏఐబీ వాటా రూ.166.34 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.71.29 కోట్లు.
ఇప్పటివరకు పనులు చేసినందుకుగాను ఏఐబీ రూ.56.83 కోట్లు విడుదల చేయగా ఆ మేరకు సూళ్లూరుపేట, నాయుడుపేటలో ఇప్పటి దాకా 35 శాతం మేర పనులు పూర్తయ్యాయి. సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు చెరువులో రెండువేల ఎంఎల్ సామర్థ్యంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాల్సి ఉంది. ఈ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. నాయుడుపేట వద్ద 1,417 ఎంఎల్ సామర్థ్యంతో ఏర్పాటు చేయాల్సిన ఎస్ఎస్‌ట్యాంకు పనులు కొద్దిమేర జరిగాయి.
పుత్తూరు పురపాలక సంఘానికి తాగునీటి అందించేందుకు శ్రీకాళహస్తి సమీపాన కండలేరు-పూండి కాల్వ నుంచి 55 కి.మీ. పైపులైన్ వేయాల్సిఉండగా 35 కి.మీ. మాత్రమే జరిగాయి. రాయపేడు, లక్ష్మీపురం వద్ద సంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

## గూడూరు టు రేణిగుంట

# మధ్య మూడో రైలు మార్గం!



**గూడూరు,తెలంగాణ దిశ:**గూడూరు రైల్వే జంక్షన్‌కు రోజూ 80 రైళు రాకపోకలు సాగిస్తున్నాయి. విజయవాడ-గూడూరు మధ్యలో మూడో లైన్ ప్రాజెక్టు లు చాలా వరకు పూర్తయ్యాయి. ఇటు గూడూరు-రేణిగుంట, గూడూ రు-చెన్నై మధ్య ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో గూడూరు-రేణి గుంట మూడో రైలు మార్గం ఏర్పాటుకు సుముఖత వ్యక్తం కాగా 'పీఎంగతిశక్తి' కార్యక్రమంలో దీనిని తీసుకొచ్చారు. ఈ మేరకు దక్షిణ, మధ్య రైల్వే ప్రణాళిక చేయగా అధికారులు పనులు, భూసేకరణ ప్రక్రియ చేపట్టనున్నారు.
హైస్పీడ్ రైళ్లకు అనుసంధానం.. ఇప్పటికే గూడూరు వరకు ఉన్న మూడో రైలు మార్గం ఇటు విస్తరిస్తే రాష్ట్ర రాజధాని అమరావతికి మరింత వేగంగా రైళ్లు వెళ్లే అవకాశం ఉంది. ఈ మార్గంలో హైస్పీడ్ రైళ్లు పరుగెత్తించడానికి ఏర్పాట్లు చేపట్టనున్నారు. గ్రామాల్లో అండర్ పాస్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్గంలో 36.58 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. కృష్ణపట్నం పోర్టుకు ఇది మరింత అనుసంధానం కానుంది. ఇక్కడి నుంచి సరకు రవాణా సులభం కానుంది.
అటు కర్ణాటక, తమిళనాడుకు దగ్గర మార్గం అవుతోంది. అటు విజయవాడ, విశాఖ అనుసంధానం కానున్నాయి. పోర్టు నుంచి సరకు రవాణాతో పాటు రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర ప్రయాణికులు ఇటు తిరుమల శ్రీవారి దర్శనానికి సులభంగా రావడానికి అవకాశం ఉంది.

# స్వచ్ఛత ఇంకెంత దూరం?

## ఇంటింటా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది కొరత

**ఇచ్ఛాపురం,తెలంగాణ దిశ:**జిల్లాలోని నగర, పురపాలికలు స్వచ్ఛ ప్రాంతాలుగా మార్చాలంటే ప్రభుత్వానికి ఇంకా చాలా చిత్తశుద్ధి అవసరం. శ్రీకాకుళం నగరపాలిక, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం పురపాలికల్లో రోజుకు 126 టన్నుల చెత్త ఉత్పతి అవుతోంది. ఇందులో 110 టన్నుల చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా చాలా ప్రాంతాల్లో చెత్త కన్పిస్తోంది. సేకరించిన చెత్తను పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసేందుకు అనుకూలంగా డంపింగ్‌యార్డులను నవీకరించాల్సి ఉంది. యార్డుకు చేరిన చెత్తను విభజించి, కుండీలు, చప్టాల ద్వారా ఎరు వుగా మార్చేందుకు ఇంకా నిర్మాణాలు, వసతులు సమకూర్చాల్సి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తి స్థాయిలో సేకరించి, మొత్తాన్నీ విశాఖపట్నం విద్యుదుత్పత్తి కేంద్రానికి పంపించాల్సి ఉండగా ఇందుకూ వాహనాల కొరత ఉంది. ఇచ్ఛాపురాన్నే తీసుకుంటే ఇక్కడ రోజుకు ట న్ను పాలిథిన్ వ్యర్థాలను సేకరిస్తున్నారు. అంటే వారానికి ఏడు టన్నులు కాగా పూర్తి స్థాయిలో సేకరిస్తే ఇది పది టన్నులకుపైనే ఉంటుంది. ఇందులో నాలుగు టన్నులు మాత్రమే విశాఖపట్నానికి పంపిస్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ఇదే సమస్య ఉంది. రీసైకిల్ కాని పాలిథిన్‌వ్యర్థాలు ఇంకా పెద్దమొత్తంలో కనబడుతున్నాయి. వీటి నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉంది. కాలువలు,రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో వీటిని పడేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోంది. నేషనల్ గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు రిసైకిల్ అయ్యే ప్లాస్టిక్ విశాఖ పట్నంకు తరలిస్తుండగా,



రీసైకిల్ కాని ప్లాస్టిక్ ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. శ్రీకాకుళం నగరం చాపురం ప్రాంతంలోని ఓ వీధిలో రహదారిపై చెత్త నగరంలో పారిశుద్ధ్యం కోసం నెలకు సుమారు రూ.65 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్య సిబ్బంది 500 మంది, రెగ్యులర్ సిబ్బంది 73 మంది ఉన్నారు. గతేడాది విలీన పంచాయతీలు నగరపాలికలో కలిసిపోవడంతో మరో 150మంది సిబ్బంది అవసర ముంది.
అందుబా టులో 42 వాహనాలుండగా మరో 15 అవసర ముంది. ఇక్కడ సేకరిస్తున్న చెత్తలో 25-30 టన్నులు విశాఖపట్నంలోని ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తున్నారు,25 టన్నుల వరకు స్థానిక ఖాజీపేటలోని వర్మీ కంపోస్టు తయారీ,బయోగ్యాస్ ప్లాంట్‌లకు తరలిస్తున్నారు. చెత్త సంపదకేంద్రపూర్తిస్థాయిలో చాలకపోవడంతో దాన్ని అభివృద్ధి చేస్తున్నారు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని, అనుమతి రాగానే ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించేందు కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.

# ఈ పరిసరాలకు మోక్షమెన్నడు..?

**తిరుమల,తెలంగాణ దిశ:** తిరుమల నారాయణగిరిఉద్యానవనం క్యూలైన్లలో పారిశుద్ధ్య నిర్వహణలో వైఫల్యంపై తితిదే ఈవో జె.శ్యామలరావు సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. అయినా తిరుమలలో చాలా ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణను ఆరోగ్యశాఖ అలక్ష్యం చేస్తోంది. దీంతో పరిసరాల పరిశుభ్రత లోపించడంతోపాటు భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. సర్వదర్శనం భక్తులు వెళ్లే క్యూలైన్ల సమీపంలోని నారాయ ణగిరి షెడ్లు, వైకుంఠం క్యూకాంప్లెక్స్-2 సమీపంలో వ్యర్థాలను సకాలంలో పారిశుద్ధ్య సిబ్బంది తొలగించడం లేదు. స్థానిక ఆళ్వార్‌ట్యాంక్ వద్ద క్యూలైన్ల పక్కనే పెద్దయెత్తున చెత్త పేరుక




పోయినా తొలగించేవారు లేరు. అదేవిధంగా ఆళ్వార్ ట్యాంక్ వద్ద క్యూలైన్‌కు సమీపంలో ఉన్న మరుగుదొడ్డి మరమ్మతులకు గురై డ్రైనేజీ మురుగు నీరు బయటకు రావడంతో భక్తులు దుర్వాసనతో ఇబ్బందిపడుతు న్నారు. తిరుమలలో వివిధ ప్రాంతాలు, అతిథిగృహాల వద్ద పోగుపడిన చెత్తను సకాలంలో తొలగించడం లేదు. దీంతో డస్ట్‌బిన్లు నిండి వ్యర్థాలు చుట్టూ పడుతూ దుర్వాసన వస్తోంది. తిరుమల వ్యాప్తంగా పాదరక్షల నిర్వహణ కోసం పలుప్రాంతాల్లో పాదరక్షలను భద్ర పరిచేందుకు కేంద్రాలను ఏర్పాటుచేశారు. శ్రీవారి ఆలయం ఎదుట పాదరక్షల కేంద్రాలను ఏర్పాటుచేశారు. నారాయణగిరి షెడ్ల వద్ద సర్వదర్శనం భక్తులు వెళ్లే మార్గంలో పాదరక్షల భద్రపరిచే కేంద్రాన్ని తితిదే నిర్మించినా ఇప్పటికీఅది ప్రారంభం కాలేదు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టిసారించి భక్తులు ఎక్కువగా సంచరించే ఆలయం, క్యూలైన్ల ప్రాం తాల్లో పాదరక్షలను భద్రపరిచే కేంద్రాలను సమర్థంగా వినియో గించుకునేలా ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

## గుంతకల్లు ఎంపీడీఓ కార్యాలయంలో మాయ!

**అనంతపురం,తెలంగాణ దిశ:** అభివృద్ధి పనులకు వినియోగించాల్సిన నిధులనుకొందరుఅధికారులు.. అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై కాజేశారు. గుంతకల్లు ఎంపీడీఓ కార్యాలయం వేదికగా సుమారు రూ.85 లక్షల వరకూ ఆరగించినట్లు సమాచారం.
గతంలో పనిచేసిన కొందరు అధికారులు, వైసీపీ ప్రజాప్రతినిధులు ఏకమై స్వాహా చేశారని విశ్వసనీయంగా తెలిసింది. పనులు జడ్పీ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు వెళ్లినా.. ఎలాంటి స్పందన లేదని అంటున్నారు. ఈ క్రమంలో ఏకంగా ఒక మహిళా ఉద్యోగి సొంత ఖాతాకు రూ.20 లక్షలు మళ్లించారని ఆరోపణలు వస్తున్నాయి.
అధికారులు, నాయకులు కలిసి నాలుగేళ్లలో రూ.60 లక్షల నుంచి రూ.85 లక్షలు కాజేశారని తెలిసింది. కలెక్టర్ దృష్టి సారిస్తే ఈ అవినీతి బాగోతం బయటపడుతుందని అంటున్నారు. గుంతకల్లు మండలంలో గతంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు.

# అక్రమ తవ్వకాలు అడ్డుకోలేరా?

**నరసరావుపేట,తెలంగాణ దిశ:**మట్టి మాఫియాస్వార్థానికి కొండలు కరిగిపోతున్నాయి. అక్రమంగా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. భారీయంత్రాలు పెట్టిరాత్రిపగలు తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. కొన్నాళ్లుగా నిరం తరాయంగా తవ్వకాలు జరుగుతుండటంతో కొండ ప్రాంతంలోభారీ గోతులు ఏర్పడి వర్షపునీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ప్రజాప్రతినిధి అండతో ఇద్దరు అనుచరులు యథేచ్ఛగా కొండను తవ్వుతున్నారు. అధికార పార్టీ అండతో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. భూగర్భగనులశాఖ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసఅక్రమ తవ్వకాలను నిర్ధారింరూ.లక్షలు జరిమానా వేసినా తవ్వకాలఆగకపోవడకొసమెరుపు. ఇదీ నకరికల్లు మండలం త్రిపురా పురం కొండలో అక్రమ తవ్వకాలు తీరు. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో నాణ్యమైనగ్రావెల్ లభిస్తోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారికి సమీపంలోనే కొండ ఉండటం,మట్టి తవ్వకాల ప్రాంతం వరకు మార్గం ఉండటంతో భారీయం త్రాలు పెట్టి కొండను కొల్లగొడుతున్నారు. మండలానికి చెందిన



ఇద్దరు స్థానికఅధికారపార్టీ నేతలు మట్టి తవ్వకాలు,తరలింపులో కీలకపాత్ర పోషి స్తున్నారు.మట్టితో వ్యాపారంచేస్తున్నారు. నరసరావుపేట పట్టణం పరిసరాల్లో ప్రైవేటు వెంచర్లు భారీగా రావడం వీరికి కలిసొచ్చింది.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులుగొల్లు మంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే. పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేంద్ర ప్రభుత్వం 2రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8నుంచే అమలులోకివచ్చాయి. ఉజ్వలపథకం లబ్దిదారు లకు ప్రస్తుతం రూ. 500గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక853 రూపాయలు చెల్లిం చాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్‌పురి వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

# దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యానపంటలను దృష్టిలో ఉంచుకుని,అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ. 1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 199 ఎకరాల్లో ఎలాంటి సౌకర్యాలంటే.. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతా రు.వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్‌ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరుహై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంత ర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయిం చనున్నారు. రూ. 350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ. 1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు

# మారుతున్న సెంట్రల్ వర్శిటీ సీన్..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణలో హైదరాబాద్‌సెంట్రల్ యూనివర్సిటీ భూవ ుల వ్యవహారం రోజురోజుకి వివాదాస్పదమవుతోంది. కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టారన్న వార్తలపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సెంట్రల్ వర్శిటీ విద్యార్థుల నుంచి మొదలుకొని ప్రతిపక్షాలు, పర్యావరణవేత్తలు, సినీ రంగ ప్రముఖుల వరకు అంతా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆందోళనతో పాటు విషయం సుప్రీంకోర్టు వరకు వెళ్లడంతో వ్యవహారం కాస్త సీరియస్ అయ్యింది. దీంతో రేవంత్ సర్కార్ మంత్రుల కమిటీని వేసి దిద్దుబాటు చర్యలు చేపట్టినా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయిం దని.. ఈ విషయంలో పరిస్థితి చేయిదాటిపోయిందనే వార్తలు పొలిటికల్ సర్కిల్స్ లో విన్పించాయట. సున్నితమైన వ్యవహారాన్ని సీఎం రేవంత్ స్మూత్ గా డీల్ చేయలేదంటూ వచ్చిన విమర్శల నేపథ్యంలో హైకమాండ్ దూతగా.. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎంట్రీ ఇచ్చారనేది పార్టీ ఇన్‌సైడ్ టాక్. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ భూముల వివాదంపై సీరియస్ గా దృష్టి సారించారట. హైకమాండ్ దూతగా నేరుగా సచివాలయానికి వెళ్లి మంత్రులతో సమీక్ష నిర్వహించారు మీనాక్షి. ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో సమావేశమై కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై ఆరా తీశారట. భూముల యాజమాన్య హక్కుల నుంచి మొదలు వివాదం వరకు అన్ని విషయా లను మంత్రులను అడిగి తెలుసుకున్నారట. ఇక కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థతో, ఆ తరువాత ప్రజా సంఘాలతో వరుస సమీవేశాలు నిర్వహించిన మీనాక్షీ నటరాజన్ దీనిపై అధిష్టానానికి నివేదిక ఇచ్చేందుకు సిద్దమయ్యారట. ఇంతవరకు బాగానే ఉన్నా..మీనాక్షీ నటరాజన్ వ్యవహారం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలను ఆందోళనకు గురిచేస్తోందట. గాంధీ భవన్ కు పరిమితం కావాల్సిన మీనాక్షి.. ఏకంగా అధికారిక సచివాలయానికి రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. భూముల వ్యవహారంపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీతో అధికారికంగా ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాల్సి ఉంటుంది. కానీ కేవలం పార్టీ ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్ మంత్రుల కమిటీతో సమీక్ష నిర్వహించడం? అదీ అధికారిక సచివాలయంలో జరగడం ఏంటని అంతా అవాక్కవుతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతోనే మీనాక్షీ ఇలా చేశారా.. లేదంటే తనంతకు తానే ఈ నిర్ణయం తీసుకున్నారా అని మంత్రులు ఆరా తీస్తున్నారంట. అసలు సచివాలయంలో మీటింగ్ వెనుక ఏం జరిగింది.. దానికి దారితీసిన పరిస్థితులను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారంట మంత్రులు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్న మీనాక్షీ నటరాజన్.. సచివాలయానికి వచ్చి మరీ అధికారిక సమీక్ష నిర్వహించారంటే తమ ప్రభుత్వ సమర్ధతపై అధిష్టానానికి నమ్మకం లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. అందులోను భూముల వ్యవహారాన్ని సరైన పద్ధతిలో తాము డీల్ చేయలోకపోయామా అన్న డైలమాలోనూ పడ్డారట అమాత్యులు. అయితే మీనాక్షీ నటరాజన్.. అధికారిక కార్యక్రమాల్లో కలగజేసుకోవడం.. భూముల వ్యవహారానికే పరిమితం అవుతారా.. లేదంటే ఇకపై అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో ఆమె తలదూరుస్తారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారట మంత్రులు. ఇలా పార్టీ ఇంచార్జీ సచివాలయానికి వచ్చి అధికారిక సమీక్ష నిర్వహించడంతో ఇప్పటికే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్న ప్రభుత్వ పెద్దలు, మంత్రులు.. ఇలాగే కంటిన్యూ అయితే మాత్రం కష్టమేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారంట.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కోసమే జాబ్ మేళా: ఎమ్మెల్యే గండ్ర






**జయశంకర్,తెలంగాణ దిశ:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ద్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వ హించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు,జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో

టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా లో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళా కు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉ ంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్భహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. 10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు.

వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాభితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# మరో స్కాలర్‌షిప్ పథకానికి మంగళం?




**- 'స్టడీ ఇన్ ఇండియా'కు కేంద్రం స్వస్తి**

**- ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులకు మొండిచేయి**

న్యూఢిల్లీ : విదేశీ విద్యార్థులకు అందిస్తున్న ఉపకార వేతనాల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. 'స్టడీ ఇన్ ఇండియా' (ఎస్ఐఐ) పేరుతో విద్యా శాఖ 2018లో ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని కింద దేశంలో పేరొందిన పది ప్రముఖ సంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించాలని అనుకునే విదేశీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే దేశంలోని విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఇలాంటి అనేక పథకాలను ఇప్పటికే అటకెక్కించిన మోడీ ప్రభుత్వం తాజాగా ఎస్ఐఐకి కూడా మంగళం పాడింది. 2020-21 విద్యా సంవత్సరం నుండి మొదలైన ఈ పథకంకింద పరీక్ష నిర్వహించిఅర్హులైన విద్యార్థులను ఎంపిక చేశారు. వీరు 2022-23 వరకూ ప్రభుత్వం నుండి ఉపకార వేతనాలు పొందారు. 2023-24లో కొత్తగా విద్యార్థులెవ్వరికీ స్కాలర్‌షిప్పులు ఇవ్వలేదు. 2022-23లో ప్రయోజనం పొందిన వారికి ఈ ఏడాది మార్చి వరకూ ఉపకార వేతనాలు అందాయి.

విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ప్రభుత్వ రంగ సంస్థ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఇండియా (ఎడ్‌సిల్) డేటా ప్రకారం ఎస్ఐఐ పథకం కింద 2020-21లో 1,207 మంది, 2021-22లో 1,365 మంది స్కాలర్‌షిప్పులు పొందారు. 2022-23లో వారి సంఖ్య 1,048కి పడిపోయింది. విద్యా మంత్రిత్వ శాఖ తరఫున ఈ పథకాన్ని ఎడ్‌సిల్ అమలు చేస్తోంది. ఎస్ఐఐ పథకం కింద ఎంపిక చేసిన వందకు పైగా విద్యా సంస్థలు విదేశీ విద్యార్థుల

కోసం అదనపు సీట్లు సృష్టించాయి. స్కాలర్‌షిప్పులు కోరే వారి కోసం 2020లో ఇండియన్ స్కాలస్టిక్ అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహించారు. నేపాల్, ఇథియోపియా, బంగ్లాదేశ్, భూటాన్, ఉగాండా, టాంజానియా, రువాండా, శ్రీలంక, కెన్యా, జాంబియా, ఇండోనేషియా, మారిషస్ దేశాలకు చెందిన ఐదు వేల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. 2021లో ఈ పరీక్షకు 'ప్రగతి' అని పేరు పెట్టారు. 42 దేశాలకు చెందిన విద్యార్థులు పరీక్ష రాశారు. 2022లో 83 దేశాల నుండి విద్యార్థులు వచ్చి పరీక్షకు హాజరయ్యారు.

స్కాలర్‌షిప్పులకు ప్రాచుర్యం లభిస్తూ విదేశీ విద్యార్థులను ఆకర్షిస్తున్న సమయంలో ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసిందని ఎడ్‌సిల్‌కు చెందిన మాజీ అధికారి ఒకరు చెప్పారు. 'విద్యార్థులను ఈ పథకం బాగా ఆకర్షించింది. ఇప్పుడు దీనిని నిలిపివేయడంతో విదేశీ విద్యార్థులు మన సంస్థలలో చదువుకునేందుకు పెద్దగా రాకపోవచ్చు' అని ఆయన అన్నారు. ఎస్ఐఐ స్కాలర్‌షిప్పుల కోసం అవసరమైన నిధులను వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన ఛాంపియన్ సర్వీస్ సెక్టార్ స్కీమ్ ద్వారా అందజేస్తున్నారు. 2022-23 నుండి అవి నిలిచిపోయాయి. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం అనేక ఉపకార వేతన పథకాలను ఆపేసింది. పాఠశాల విద్యార్థులకు ఉద్దేశించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్, మైనారిటీ విద్యార్థులు పరిశోధనలు చేయడానికి ఉపకరించే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్, నేషనల్ స్కీమ్ ఆఫ్ ఇన్‌సెంటివ్ టూ గరల్స్ ఫర్ సెకండరీ ఎడ్యుకేషన్, కిషోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజన వంటి పథకాలకు కేంద్రం అడ్డుకట్ట వేసింది.

# భారత్‌లో డేంజరెస్‌గా డయాబెటిస్..!

## ఐడీఎఫ్ నివేదికలో సంచలన విషయాలు..!



ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యల్లో డయాబెటిస్ ఒకటి. మధుమేహం బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ దీని బారినపడు తున్నారు. మారుతూ వస్తున్న జీవనశైలి కారణంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. దీన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో ఆందోళనకరంగా డయాబెటిస్ రోగులు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇండియన్ డయాబెటిస్ ఫెడరేషన్ ఇటీవల నివేదికలో భయంకరమైన విషయాలు వెలుగు చూశాయి. ప్రస్తుతం భారత్‌లో 89.8 మిలియన్ల (8.94కోట్లు) మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఇది 2050 నాటికి భారత్‌లో డయాబెటిస్ కేసులు 73శాతం పెరిగి 156 మిలియన్లు (15.6కోట్లు) చేరుకుంటుందని నివేదిక బయటపెట్టింది. ఇదిలా ఉండగా.. ప్రపంచవ్యాప్తంగా 20-79 సంవత్సరాల మధ్య వయసు గల 589 మంది మిలియన్ల మంది మధుమేహంతో జీవిస్తున్నారని అంచనా.

ప్రపంచ జనాభాలో 11.1శాతం మంది దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. 2050 నాటికి ఈ సంఖ్య 853 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. మధుమేహంతో జీవిస్తున్న నలుగురిలో ఒకరు (158 మిలియన్లు) 65 సంవత్సరాలు వ్యక్తులే. 20-79 సంవత్సరాల వయసు గల 365 మిలియన్ల మంది గ్లూకోజ్ టాలరెన్స్‌తో జీవిస్తున్నారని అంచనా. 2024లో మధుమేహంతో బాధపడుతున్న వారంతా చికిత్స కోసం ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. ఇది ప్రపంచ ఆరోగ్య వ్యయంలో 12శాతంగా ఉన్నది. ఇదే సంవత్సరంలో డయాబెటిస్ కారణంగా 3.4 మిలియన్ల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అన్ని కారణాలతో ప్రపంచ మరణాల రేటుతో పోలిస్తే 9.3శాతంగా ఉన్నది. అప్పుడే పుట్టిన ప్రతి ఐదుగురిలో ఒకరు (23 మిలియన్లు) ఏదో ఒక రకమైన హైపర్‌గ్లైసీమియాతో బాధపడుతున్నట్లు అంచనా. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 9.15 మిలియన్ల మంది వ్యక్తులు టైప్-1 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ఇందులో 22.3శాతం అంటే 2.04 మిలియన్ల మంది తక్కువ ఆదాయం, మధ్య ఆదాయ దేశాల్లో నివసిస్తున్నారు. ఈ మొత్తం 9.15 మిలియన్ జనాభాలో 1.81 మిలియన్లు (19.8శాతం) 20 సంవత్సరాల కంటే తక్కువ వయసున్నవారు ఉన్నారు. 6.28 మిలియ న్లు (68.6శాతం 20-59 సంవత్సరాల మధ్య వయసుగల వారు, 1.06 మిలియన్లు 60 లేదా అంతకంటే ఎక్కువ వయసు గల వ్యక్తులు ఉన్నారు. జీవనశైలిలో మార్పులు, సరిగా ఆహారం తీసుకోక పోవడం, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం తదితర కారణాలతో డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది కేవలం వృద్ధుల సమస్య కాదని.. పిల్లల నుంచి ప్రతీ ఒక్కరూ డయాబెటిస్‌కు బాధితులుగా మారుతున్నట్లుగా నివేదిక పేర్కొంది.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

**-పలు గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం**

**మంథని,తెలంగాణ దిశ:** తమ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళామణులం దరినిపారిశ్రామికవేత్తలుగా చూడాలన్న సంకల్పంతో వారికి ప్రభుత్వ పరంగా వివిధ పథకాలను అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండలం లక్కేపూర్, తోట గోపయ్యపల్లి గ్రామాల్లోని జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ లుమాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిపెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ మ్యానిఫెస్టో లో పెట్టిన ప్రకారం మహిళా శక్తిని వెలికితీసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే మహిళల పేరిటనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, మహిళల పేరిటనే రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్లుఅందజేయడం జరుగుతుందని అన్నారు. అంతేగాకుండా ఆర్టీసిలో మహిళలు అద్దె బస్సులను నడుపుకోవడం, ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణం, భోజన పథకం లాంటి కార్యక్రమాలను మహిళలకు అప్పగించడం జరుగుతుందని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేయడం జరిగిందని అన్నారు. రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ లాంటి పథకాలను అమలు చేయడంజరుగుతుందనిఅన్నారు. పలుగ్రామాలలోని వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ, వేల్పుల రాజయ్య, మంథని శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, ఏరుకల ప్రవీణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంభర చిత్రం నుండి రామ రామ సాంగ్ విడుదల





మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమా పై తెలుగు ప్రేక్షకుల్లో అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పన క్కర్లేదు. ఈ సినిమాని బింబిసార ఫేం దర్శకుడు వశిష్ట పూర్తి సోషియో ఫాంటసీ సినిమా గా తీసుకురాబోతున్నాడు .. ఈ సినిమా కు సంబంధిం చి ఎలాంటి వార్తలు బయటకు వచ్చినా కూడా అభిమానులు ఎంతో ఆసక్తి గా గమనిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా మూవీ నుండి రామ రామ సాంగ్ విడుదల కానున్నట్టు తెలియజేశారు.

ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా 'విశ్వంభర' నుంచి ఆ పాట విడుదలైంది. రాములోరి గొప్ప చెప్పుకుందామా 'రాము లోరి గొప్ప చెప్పుకుందామా సాములోరి పక్కన ఉన్న సీతమ్మ లక్షణాలు చెప్పుకుందామా అంటూ సాగే ఈ గీతాన్ని సరస్వతి పుత్ర రామ జోగయ్య శాస్త్రి రాశారు. ఆస్కార్ పురస్కార గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి బాణీలు అందించారు. శంకర్ మహాదేవన్, లిప్సిక అద్భుతంగా ఆలపించారు. పాట ప్రారంభంలో 'జై శ్రీరామ్' అంటూ వచ్చే చిరంజీవి వాయిస్ ఒకటి డివోషనల్ వైబ్ తీసుకొచ్చింది అనే చెప్పాలి. గతంలో చిరంజీవి సినిమాలలో కొన్ని భక్తి గీతాలు ఉన్నాయి. కాని దీని స్పెషాలిటీ ఏంటంటే చిరుకి ఇష్ట దైవమైన హనుమంతుని చుట్టూ పాట సాగుతుంది. ఈ పాటకి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది.

ఇక 'బింబిసార' విజయం తర్వాత వశిష్ట దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. దీనిని యువి క్రియేషన్స్ పతాకం మీద విక్రమ్, వంశీ, ప్రమోద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటుంది. ఇందులో చిరంజీవి సరసన సౌత్ క్వీన్ త్రిష కథానాయికగా నటిస్తుంది . 'అమిగోస్', 'నా సామి రంగ' సినిమాల ఫేమ్


ఆశికా రంగనాథ్ మరొక హీరోయిన్. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ విలన్ రోల్ చేస్తున్నారు. సురభి, ఇషా చావ్లా, రమ్య పసుపులేటి తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాతో చిరు బిగ్ హిట్ కొట్టడం ఖాయం అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# 5 నిమిషాల పాట కోసం రూ.1 కోటి తీసుకున్న మిల్కీ బ్యూటీ.!




మిల్క్ బ్యూటీ తమన్నా ఒకవైపు సినిమాల్లో హీరోయిన్‌గా తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తూనే స్పెషల్ సాంగ్స్‌లో తన డ్యాన్స్‌తో మెరిసిపోతోంది. రీసెంట్‌గా వచ్చిన చాలా సినిమాలలో తమన్నానే స్పెషల్ సాంగ్‌లో మెరిసింది. దీంతో స్పెషల్ సాంగ్ అంటే తమన్నానే అనేంతగా ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించింది ఈ భామ. ఏ పాటైనా సరే, తన అద్భుతమైన డ్యాన్స్ స్కిల్స్, సహజమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ప్రేక్షకులను అలరిస్తూ కట్టిపడేస్తోంది. అందుకే నిర్మాతలు స్పెషల్ సాంగ్ కోసం ముందుగా తమన్నానే సంప్రదిస్తున్నారు, ఆమె మ్యాజిక్ సినిమాకు మరింత ఆకర్షణను జోడిస్తుందని నమ్ముతున్నారు.ఈ క్రమంలోనే తమ్మ బ్యూటీ బాలీవుడ్ నుంచి వస్తున్న రైడ్ 2 చిత్రంలో ఒక స్పెషల్ సాంగ్‌లో నటించింది. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో వాణికపూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాకు రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో తమన్నా నషా అనే ప్రత్యేక గీతంలో నటించి అలరించింది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ పాట 24 గంటల్లోనే 12 మిలియన్ వ్యూస్ సాధించి, యూట్యూబ్?లో టాప్? ట్రెండింగ్?లో దూసుకెళ్తోంది.

# థాజ్జ్ ద వైబ్" అంటూ రష్మిక మందన్న పోస్ట్..



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతుంది.
ఈ బ్యూటీ పుష్ప, యానిమల్ వంటి చిత్రాలతో డబుల్ స్టార్ డమ్ సంపాదించుకుంది. ముఖ్యంగా పుష్ప రెండు భాగాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన నటించి ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. రీసెంట్‌గా ఈ రష్మిక మందన్న అద్భుతమైన చిత్రం ఛావాలో నటించి మెప్పించిది. తన అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని కొల్లగొట్టింది. ప్రారంభంలో ఈ బ్యూటీ నటించిన సినిమాలు కూడా హిట్ టాక్ సొంతం చేసుకున్నాయని చెప్పుకోవచ్చు.మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఛలో, గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి సినిమాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇకపోతే ఈ బ్యూటీ అటు సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలోని అభిమానులతో తరచూ టచ్‌లో ఉంటుంది. తరచూ ఏదో ఒక పోస్ట్‌తో అభిమానుల్ని ఆకట్టుకుంటోంది. తాజాగా రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. "కొన్నిసార్లు మీరు పోజులు ఇవ్వడం.. ఇతర పనులతో చాలా పని పూర్తి చేసినప్పుడు మీకు ఏమీ చేయాలని అనిపించదు. కానీ మీ బెస్టీ మిమ్మల్ని తిరిగి పొందారు. థాజ్జ్ ద వైబ్" అంటూ రష్మిక మందన్న రాసుకొచ్చింది. ఇకపోతే రీసెంట్‌గా ఈ ముద్దుగుమ్మ పుట్టిన రోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్న విషయం తెలిసిందే.

# తక్షణ శక్తికి చెరకు రసం



ఎండలు మండుతున్న వేళ కూల్‌డ్రింక్స్‌కి బదులు చెరకు రసం తాగితే ఎంతో మేలు. చెరకు రసం అలసట, నిస్సత్తువను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. చెరకులో పిండిపదార్థాలు, ఫైబర్, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్, క్యాల్షియం, ఐరన్ లాంటి మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్-ఎ, బి, సి కూడా మెండుగా ఉంటాయి. దీంతో చెరుకు రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో ప్రొటీన్ స్థాయిలు పెరుగుతాయి. %-% మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే క్రమం తప్పకుండా చెరకు రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ఫెనోలిక్ కాంపౌడ్స్ వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. చెరకు రసం కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.ఎక్కువ వద్దు: అయితే కొంతమంది చెరకురసం ఆరోగ్యానికి మేలు చేస్తుందని.. ఎక్కువగా తాగుతారు. ఒకేసారి రెండు గ్లాసుల కంటే ఎక్కువ చెరకు రసం తాగితే.. ఆరోగ్యానికి హాని జరిగే ప్రమాదం ఉంది.చెరకు రసం అధికంగా తీసుకోవడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే 20 నిమిషాల కంటే ఎక్కువసేపు నిల్వ ఉంచింది తాగకూడదు. ఒకవేళ తాగితే శరీరానికి మంచిది కాదు. నిల్వ ఉన్న చెరుకురసం ఆక్సీకరణ చెంది, కడుపు నొప్పి, వాంతులు, కళ్లు తిరగడం వంటి సమస్యలకు కారణమవుతుంది. కాబట్టి తాజాగా చేసిన చెరకు రసం తాగడం మంచిది. చెరకు రసంలో పొలికోసనాల్ అధికంగా ఉంటాయి. పొలికోసనాల్ అధికంగా ఉండటం వల్ల నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్య ముదిరితే.. మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. చెరకు రసంలో కేలరీలు, చక్కెర పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే బరువు త్వరగా పెరుగుతారు.

# ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా..?




జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్యాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేఛ్చ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి. వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పొగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వటంల్గ÷జ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌ల ను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం. ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాథలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జివిఎస్టీ వస్తుందంటే.. అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215